క్లుప్తంగా

విలువలతో కూడిన విద్య అభ్యసించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సాయిరామకృష్ణ

సామర్లకోట: విద్యార్థి దశ నుంచి ఉన్నత విలువలు అలవాటు చేసుకుని.. ఉత్తమ పౌరులుగా ఎదగాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ అన్నారు. శుక్రవారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెడు వ్యసనాల వలన కలిగే దుష్ప్రభావాలను బ్రహ్మకుమారీస్‌కు చెందిన అపర్ణ, రత్నకుమారి వివరించారు. ప్రతి ఒక్కరూ పరస్పర సహకారం, కృతజ్ఞత, ఓర్పు, సోదర భావం వంటి లక్షణాలు విద్యార్థి దశ నుంచే పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీఎస్ పద్మావతి, ఎస్ హరినాథ్, పీఈటీ పి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

జానపద కళలను ప్రోత్సహించాలి


తోలుబొమ్మలాటను ప్రదర్శిస్తున్న జానపద కళాకారులు

కాకినాడ రూరల్: దేశ సంస్కృతిలో భాగమైన జానపద కళలను ప్రోత్సహించాలని జానపద గాయకుడు, శ్రీనటరాజ నిలయ చర్మాచిత్ర అధ్యక్షులు టి.పవన్‌కుమార్ అన్నారు. స్థానిక రమణయ్యపేటలో ప్రపంచ జానపద కళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద సాహిత్యం భారతీయులకు ఎంతో గర్వకారణమన్నారు. కొన్నేళ్లుగా ప్రాచీన జానపద కళారూపాలైన తోలుబొమ్మలాట, హరికథలు, బుర్రకథలు, జానపద నాట్యం ఇలా అనేక కళలను తెలుగు రాష్ట్రాల్లో ప్రదర్శనలు ఇచ్చామన్నారు. అనంతరం జానపద గేయాలను ఆలపించి, తోలుబొమ్మలాట ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను ఘనంగా సత్కరించారు.

ధ్యాన్‌చంద్ చాంపియన్ షిప్ ప్రారంభం


ధ్యాన్‌చంద్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని, క్రీడల్లో రాణించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శాప్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చాంపియన్ షిప్ పోటీలను శుక్రవారం డీఎస్ఏ మైదానంలో ప్రారంభించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా, శాప్ డైరెక్టర్ రవీంద్రనాథ్ గౌరవ అతిథిగా విచ్చేశారు. తొలుత క్రీడా మైదానంలోని ధ్యాన్‌చంద్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమానికి డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చి తమ జిల్లాలకు మంచి పేరు తేవాలన్నారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ, క్రీడల్లో జయాపజయాలు సహజమని, క్రీడాస్ఫూర్తి ప్రధానమన్నారు. క్రీడాకారులు క్రీడా వందనం సమర్పించారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎల్.జార్జి, పీడీలు బంగార్రాజు, రవిరాజు, సుబ్రహ్మణ్యం, డీఎస్ఏ కోచ్‌లు సతీష్‌కుమార్, సమీర్, రుద్ర, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

బాలాజీచెరువు: ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, నిర్లక్ష్యం వహించరాదని అలయన్స్ జిల్లా గవర్నర్ పెంకే గోవిందరాజు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ, నేటికాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ఆహార నియమాలతో పాటు, వ్యాయామం చేయడం అవసరమన్నారు. ప్రముఖ వైద్యులు, క్లబ్ ఫెసిలిటేటర్ డాక్టర్ డీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ, సమతుల్య ఆహారం తీసుకోవాలని, మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అవి ఆరోగ్యంతో పాటు, హృదయాన్నీ దెబ్బ తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ దిలీప్‌కుమార్ సదానాని, ప్రతినిధులు కూడిపూడి వేంకటేశ్వరరావు, భాస్కరరావు, శ్రీలక్ష్మి, రామకృష్ణ, ఈశ్వరి పాల్గొన్నారు.

ఓ బొజ్జ గణపయ్య.. మా బొజ్జ నింపయ్యా..!

- వినాయక విగ్రహాల తయారీలో రాజస్థాన్ కార్మికులు
- గణేశ్ ఉత్సవాలకు ఊపందుకుంటున్న విక్రయాలు
- ఆరంభశూరత్వంగా మిగిలిన మట్టి విగ్రహాల తయారీ


వినాయక విగ్రహానికి రంగులు వేస్తున్న కార్మికుడు


అమ్మకానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

పిఠాపురం: ఓ బొజ్జ గణపయ్య.. నీబంటు నేనయ్యా అంటూ నిర్వాహకులు వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధమవుతుంటే, మా బొజ్జ నింపయ్యా అంటూ విగ్రహ తయారీదారులు కోరుకుంటున్నారు. వినాయక చవితి ఉత్సవాలు దగ్గర పడుతుండడంతో వినాయక విగ్రహాల తయారీ చివరి దశకు చేరుకుంది. పిఠాపురం, కాకినాడ, తుని తదితర ప్రాంతాల్లో రాజస్థాన్, అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక తదితర ప్రాంతాల నుంచి వచ్చిన విగ్రహాల తయారీదారులు ఇప్పటికే వందల విగ్రహాలను సిద్ధం చేశారు. రంగురంగుల విగ్రహాలు కనువిందు చేస్తుండగా, మంటపాల్లో నిలిపేందుకు వివిధ సైజుల్లో ఉన్న వినాయక విగ్రహాలను తయారు చేయించుకునేందుకు భక్తుల రాకతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

కుటుంబ సమేతంగా..

రాజస్థాన్‌కు చెందిన కళాకారులు తమ కుటుంబాలతో సహా వివిధ ప్రాంతాలకు ఆరు నెలల ముందుగానే వచ్చి విగ్రహాల తయారీ ప్రారంభించారు. ప్రధాన పట్టణాలు, గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో స్థలాలు అద్దెకు తీసుకుని, నివాసాలు ఏర్పాటు చేసుకుని, విగ్రహాలు తయారు చేస్తున్నారు. కుటుంబంలో అందరూ కలసికట్టుగా పని చేస్తుంటారు. ఆరు నెలల పాటు తయారు చేసిన విగ్రహాలను వినాయక చవితి వరకు అమ్మకాలు జరిపాక తమ స్వగ్రామాలకు వెళ్లిపోతారు. కొందరైతే ఇక్కడే ఉండి ఇతర చిన్న విగ్రహాలు తయారు చేసి అమ్ముకుంటుంటారు.

భారీ విగ్రహాలకు ఆదరణ

గతంలో చిన్న విగ్రహాలకే (2 నుంచి 5 అడుగులు) మట్టితో చేసిన వాటికి ప్రాధాన్యమివ్వగా, కొన్నేళ్ల నుంచి వినాయక ఉత్సవ కమిటీల మధ్య పోటీ పెరిగి ఒకరిని మించి మరొకరు భారీ సైజు విగ్రహాలకు ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో భారీ విగ్రహాల తయారీ ఊపందుకుంది. అడుగు నుంచి 25 అడుగుల ఎత్తు వరకు విగ్రహాల తయారీకి రెండు నెలల ముందే ఆర్డర్లు ఇస్తున్నారు. భారీ విగ్రహాలు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ఉండగా, భారీ సంఖ్యలో వీటికి ఆర్డర్లు రావడం గమనార్హం. మరీ పెద్ద సైజు కావాలనుకున్న వారికి మంటపాల వద్దే కార్మికులు తయారు చేస్తున్నారు. వీటి విలువ రూ.లక్షకు పైగానే ఉంటుందని తయారీదారులు తెలిపారు.

తూతూమంత్రంగా మట్టి విగ్రహాల తయారీ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలకే ప్రాధాన్యమివ్వాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నప్పటికీ, ఎక్కువగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వాటికే గిరాకీ ఉంటోంది. ఆలయాలు, ఇళ్ల వద్ద మాత్రం మట్టి విగ్రహాలకే ప్రాధాన్యమిస్తుండగా, మంటపాల వద్ద మాత్రం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే కొనుగోలు చేస్తున్నారు. అతి భారీ సైజు విగ్రహాలతో పాటు, ఆకర్షణీయంగా ఉండాలన్న ఆలోచనతో వీటికి ప్రాధాన్యమిస్తున్నారు. గతేడాది ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన నియోజకవర్గం పిఠాపురంలో మట్టి విగ్రహాల తయారీ అట్టహాసంగా ప్రారంభించారు. మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలంటూ జనసేన నేతలు విస్తృత ప్రచారం చేశారు. ప్రకృతి వ్యవసాయ వేత్త విజయ్‌రాం ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ నుంచి కార్మికులను తీసుకొచ్చి మరీ మట్టి విగ్రహాలు తయారు చేయించారు. కానీ ఈ ఏడాది వాటి ఊసెత్తడం లేదు. ఇదంతా ఆరంభశూరత్వమేనా అంటూ పర్యావరణ వేత్తలు ముక్కున వేలేసుకుంటున్నారు.

ఆ విగ్రహాలే అడుగుతున్నారు



ఎక్కువగా పెద్ద మంటపాల్లో నిలిపేందుకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే అడుగుతున్నారు. ముందుగా వచ్చి వివిధ రూపాల్లో తయారు చేయాలని ఆర్డర్లు ఇచ్చారు. ఈ ఏడాది ఎక్కువగా పెద్ద విగ్రహాలకు గిరాకీ ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విగ్రహాలు కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల కొంత ఇబ్బందిపడినా ఎక్కువగానే విగ్రహాలు తయారు చేశాం. దానికి తగ్గట్టుగానే అమ్మకాలు ఉన్నాయి. పెట్టుబడులు పెరగడంతో లాభాలు తక్కువగా ఉండవచ్చు.

– అమరామ్, విగ్రహ తయారీదారుడు, రాజస్థాన్

సాయంత్రం నుంచే ట్రాఫిక్ మళ్లింపు


సామర్లకోట స్టేషన్ సెంటర్‌లో ట్రాఫిక్ మళ్లిస్తున్న పోలీసులు

సామర్లకోట: పెద్దాపురంలో శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నుంచే ట్రాఫిక్ మళ్లించారు. స్థానిక స్టేషన్ సెంటర్ నుంచి పెద్దాపురం వెళ్లాల్సిన వాహనాలను పిఠాపురం రోడ్డు మీదుగా మళ్లించారు. దాంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురయ్యారు. శనివారం మధ్యాహ్నం పెద్దాపురం రోడ్డులో జరిగే కార్యక్రమానికి వచ్చే ముఖ్యమంత్రి కోసం శుక్రవారం సాయంత్రం నుంచి రోడ్డును మూసేయడం సర్వత్రా విమర్శలకు దారి తీసింది. సామర్లకోట స్టేషన్ సెంటర్ నుంచి మఠం సెంటర్, మెహర్ కాంప్లెక్స్‌కు వెళ్లాల్సిన వాహనాలు సుమారు ఐదు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన వివిధ కార్పొరేట్ కళాశాలకు చెందిన విద్యార్థులు స్టేషన్ సెంటర్‌లోనే దిగి, వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, వారి వాహనాల్లో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం ఉదయం నుంచి వాహనాల మళ్లింపు నిర్వహించాల్సిన ఉండగా, ముందురోజే ఇలా చేయడం సరికాదనే వాదనలు వినిపించాయి.

గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమావేశం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘ సమావేశం శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు జీవీఆర్ఎస్ హెచ్‌కే వర్మ మాట్లాడుతూ, అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పాఠకులకు అనుకూలంగా గ్రంథాలయాల పనివేళలు మార్చాలన్నారు. మూడేళ్లకు పైగా వేలం వేయకుండా ఉంచిన పాత పత్రికలను అమ్మేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ సంస్థ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో సంఘ గౌరవాధ్యక్షుడు సలాది సాయిసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డొక్కా రాజు, అసోషియేట్ అధ్యక్షుడు రేపాక వెంకటరాము, ఉపాధ్యక్షుడు కిషోర్, మీడియా ప్రతినిధి ములంపాక శ్రీనివాసరావు, సలాది రాజు, సభ్యులు పాల్గొన్నారు.

అనుమతి ఇవ్వకపోవడం దారుణం

- సీపీఎం జిల్లా నేత నీలపాల



సమావేశంలో మాట్లాడుతున్న నీలపాల సూరిబాబు

పెద్దాపురం: నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరిద్దామంటే.. ప్రజా సంఘాల నాయకులకు అనుమతి ఇవ్వకపోవడం దారుణమని సీపీఎం జిల్లా నాయకుడు నీలపాల సూరిబాబు మండిపడ్డారు. స్థానిక వరహాలయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మౌలిక సమస్యలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించాలన్నారు. పట్టణంలో చంద్రబాబు హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను ఇప్పటికీ పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు అందజేయలేదన్నారు. పెద్దాపురం ఏరియా హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రిగా ఆయన హయాంలోనే ప్రతిపాదనలు మంజూరైతే, ఇప్పటికీ అది అమలు కాలేదన్నారు. రెండు జంట మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందని, వారిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలోని ఉన్న ఏలేరు ఆధునీకరణ పనులు తక్షణం ప్రారంభించాలన్నారు. పెద్దాపురం పర్యటనకు వచ్చి, వెళ్లిపోయేటట్టు కాకుండా.. పెద్దాపురం నియోజకవర్గానికి ఏం చేస్తున్నారో చెప్పి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సిరిపురపు శ్రీనివాస్, గరిగపాటి పెంటయ్య, నెక్కల నరసింహమూర్తి, చల్లా విశ్వనాథం, రొంగల వీర్రాజు, కూనిరెడ్డి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


అసంపూర్తి కల్వర్టుతో ముప్పు!


మఠం సెంటర్‌లో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

సామర్లకోట: పట్టణంలోని మఠం సెంటర్‌లో నిర్మాణం చేపట్టిన కల్వర్టును అసంపూర్తిగా వదిలివేయడంతో ముప్పు పొంచి ఉంది. మఠం సెంటర్‌లోని అంబటి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద డ్రైన్‌లో పూడికతీత పనుల్లో భాగంగా అక్కడున్న కల్వర్టును కాంట్రాక్టర్ కూల్చేశారు. సుమారు మూడు నెలలు గడిచినా కల్వర్టు నిర్మాణం పూర్తికాకపోవడంతో, 'సాక్షి'లో దీనిపై ప్రచురితమైన వరుస కథనాలకు మున్సిపల్ అధికారులు స్పందించారు. కల్వర్టు నిర్మాణానికి మున్సిపాలిటీ నిధులు మంజూరు చేయడానికి అజెండాలో చేర్చారు. అప్పట్లో మెజార్టీ సభ్యులు వ్యతిరేకించారు. కొందరు నాయకుల హామీతో కాంట్రాక్టర్ కల్వర్టు నిర్మాణానికి ముందుకొచ్చారు. రెండు నెలల క్రితం కొంత మేరకు కల్వర్టు పనులు చేపట్టి, తర్వాత అసంపూర్తిగా వదిలివేశారు. దాంతో వాహనాలు, పాదచారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏటీఎంతో పాటు, పలు షాపులు, కంప్యూటర్ సెంటర్లు ఉన్నాయి. దాంతో ఆ కల్వర్టు మీదుగా నిత్యం అనేక మంది రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు కల్వర్టును పూర్తిగా నిర్మించరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో కల్వర్టు నిర్మాణానికి సంబంధించిన అంశం ఆమోదం పొందినా, పనులు మాత్రం పూర్తి కాలేదు.

శ్రావణ శోభ

- అపర్ణాదేవికి శ్రావణ శుక్రవార పూజలు
- ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
- ముగిసిన శ్రావణ మాస కార్యక్రమాలు


దుర్గాడ శివాలయంలో ప్రత్యేక అలంకరణలో..


ప్రత్యేక అలంకరణలో పిఠాపురం వాసవీదేవి


గాజుల అలంకారంలో అపర్ణాదేవి అమ్మవారు

పిఠాపురం: శ్రావణమాసం చివరి రోజు శుక్రవారం ఆలయాలు శ్రావణ శోభ సంతరించుకున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా పాదగయ క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. భక్తులతో పాదగయ కిటకిటలాడింది. నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లోని దుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళలు ఎక్కువగా ఇళ్ల వద్ద వరలక్ష్మీ దేవి ప్రతిరూపాలైన కలశాలను మంటపాల్లో ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. పిఠాపురం వాసవీ, మహాలక్ష్మి ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గొల్లప్రోలు మండలంలో..

కాగా, గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఉన్న అపర్ణాదేవి అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తింది. భక్తులు అమ్మవారి చెంత శ్రావణ లక్ష్మి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఆకొండి ప్రభాకర శాస్త్రి, పలువురు భక్తులు పాల్గొన్నారు. దుర్గాడ శివాలయంలో సౌభాగ్య స్త్రీలతో వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు.. ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారిని ప్రత్యేకాలంకరణ చేశారు.

వరలక్ష్మి అవతారంలో మరిడమ్మ

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు శుక్రవారం వరలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేద పండితులు ఏకాంతంగా అమ్మవారి సామూహిక వరలక్ష్మీ వ్రత పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈఓ విజయలక్ష్మి, ఆలయ ధర్మకర్తల చేతుల మీదుగా భక్తులకు అమ్మవారి రూపు, జాకెట్, పసుపు, కుంకుమ, గాజులు, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సుమారు వెయ్యి మంది మహిళలు వరలక్ష్మీ వ్రతం ఆచరించగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఐదో శుక్రవారం మహిళలు వరలక్ష్మీ పూజను ఘనంగా నిర్వహించారు. కనకదుర్గ, వనదుర్గ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు వారి స్వగృహాల్లో భక్తిశ్రద్ధలతో వ్రతమాచరించి, వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. బంగారు రూపులను వరలక్ష్మీదేవి చిత్రపటం వద్ద ఉంచి, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలంటూ నోము నోచారు. రకరకాల పిండి వంటలు చేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

కిటకిటలాడిన ఆలయాలు

కొత్తపల్లి: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలను నిర్వహించారు. అమ్మవార్లను వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. కొత్తపల్లి శ్రీధర్మశాస్తా ఆలయంలో ఉన్న దుర్గాదేవి, కొత్తదొడ్డిలో ఉన్న బాలదుర్గ, కొత్తపల్లిలోని బాలాత్రిపుర సుందరి సమేత రాజశేఖర స్వామి ఆలయం, యండపల్లిలో ఉన్న ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, వాకతిప్ప, కుతుకుడుమిల్లి, కొండెవరం, గొర్స, ఉప్పాడ, మూలపేట తదితర గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.


పిఠాపురం మహాలక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో సామూహిక వ్రతాలు


మరిడమ్మ ఆలయంలో వ్రతం నిర్వహిస్తున్న మహిళలు


పెద్దాపురంలో భక్తులకు రూపులు అందజేస్తున్న ఈఓ తదితరులు


దుర్గాడలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

పెదమల్లాపురాన్ని మండలం చేయాలి

డీఆర్వోకు సాధన కమిటీ వినతిపత్రం


డీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కాకినాడ సిటీ: జిల్లాలోని సబ్‌ప్లాన్ ప్రాంతంలో 12 పంచాయతీలు, 59 గిరిజన గ్రామాలను కలిపి గిరిజన మండలం చేయాలని కోరుతూ పెదమల్లాపురం మండల సాధన కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావుకు కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెదమల్లాపురం మండలం చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పుడు నూతన మండలాలు, జిల్లాలు ఏర్పాటు చేయడానికి కమిటీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో.. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు వస్తున్న సందర్భంగా పెదమల్లాపురాన్ని మండలంగా ప్రకటించాలని కోరారు. జనసేన అధినేత 2024 ఎన్నికలకు ముందు ఏలేశ్వరం సభలో ఈ మండలం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మండల సాధన కమిటీ నాయకులు జర్త ముసలయ్య, భూసరి బాలరాజు మాట్లాడుతూ, గతంలో తమకు ఐటీడీఏ ఉండేదని, దాని ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు జరిగేవన్నారు. ఇప్పుడు ఐటీడీఏ లేకపోవడంతో 59 గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత వలస పోతున్నారన్నారు. మండలం ఏర్పాటు చేస్తే అధికారులు అన్ని చర్యలు చేపడతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జర్త శ్రీను, నాగేశ్వరరావు, రమణ, లక్ష్మణ్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

GENERAL PUBLICATION

Under instructions from our client M/s. SHRIRAM FINANCE LIMITED, Registered Office at Chennai and Branch Office at II floor, Super Bazar Complex, Main Road, KAKINADA, We issue this notice to the General Public.

Our client is intending to advance loan to Sri. Thambabathula Ravi, S/o. Late Suryanarayana, who agreed to create equitable mortgage relating to the under mentioned schedule properties belongs to them.

The public is hereby informed that if anybody has got any objection in respect of the mortgage of the schedule property, kindly contact under mentioned address within one week. Otherwise, the same is treated as no objection.

SCHEDULE: Previously visakhapatnam District, Presently Anakapalli District, Sabbavaram Sub-Registry, Duvvada Mandal, Duvvada Gram Panchayath, Duvvada village, S.No.34, plot no.12, vacant site to an extent of 275 sq.yards within the following boundaries with all usufruct, water, ways and all easementary rights : East: Plot no.11 site; West: Plot no.13 site; South: 20 feet wide road; North: Plot no.9 site.

G.S.M.N. SWAMY, B.Com, B.L., G.A.S.S. JYOTHI, B.L., Advocates, #8-24-6, BF-1, KAKINADA - 4. Cell: 9866191397

GENERAL PUBLICATION

Under instructions from our client M/s. SHRIRAM FINANCE LIMITED, Registered Office at Chennai and Branch Office at II floor, Super Bazar Complex, Main Road, KAKINADA, We issue this notice to the General Public.

Our client is intending to advance loan to Sri. Dasari Srinivas, S/o. Manibabu, who agreed to create equitable mortgage relating to the under mentioned schedule properties belongs to them.

The public is hereby informed that if anybody has got any objection in respect of the mortgage of the schedule property, kindly contact under mentioned address within one week. Otherwise, the same is treated as no objection.

SCHEDULE: Previously East Godavari District, presently Kakinada District, Tuni Sub-Registry, Rowthulapudi Mandal, Gummaregula Gram Panchayath, Gummaregula village, S.No.29-4, vacant site to an extent of Ac.0.20 ½ cents on southern side within the following boundaries with all usufruct, water, ways and all easementary rights : East: Land of Yarnit Sathibabu; West: On this day, I have handed over to Dasari Sridevi, in this number, some land and some pathway; South: Land of Kolla Nagamma; North: Land sold to Dasari Rambabu.

G.S.M.N. SWAMY, B.Com, B.L., G.A.S.S. JYOTHI, B.L., Advocates, #8-24-6, BF-1, KAKINADA - 4. Cell: 9866191397

GENERAL PUBLICATION

Under instructions from our client M/s. SHRIRAM FINANCE LIMITED, Registered Office at Chennai and Branch Office at II floor, Super Bazar Complex, Main Road, KAKINADA, We issue this notice to the General Public.

Our client is intending to advance loan to Sri. Yallapu Balasubrahmanyam, S/o. Venkateswara Rao, who agreed to create equitable mortgage relating to the under mentioned schedule properties belongs to them.

The public is hereby informed that if anybody has got any objection in respect of the mortgage of the schedule property, kindly contact under mentioned address within one week. Otherwise, the same is treated as no objection.

SCHEDULE: Previously East Godavari District Presently Kakinada District, Samalkota Sub-Registry, Samalkota Mandal, Samalkota Municipality, Jaggammapeta Village, S.No.9/4 to an extent of Ac.2.16½ cents out of full extent of Ac.9.93 cents divided into house sites, plot no.24, vacant site to an extent of 78.83 sq.yards on northern side out of 157.67 sq.yards within the following boundaries with all easementary rights : East: 16.6 feet site in plot no.37; West: 16.6 feet 30 feet width road; South: 43 feet site in this plot number sold by the executant to Malla Varalakshmi; North: 43 feet plot no.25 site.

G.S.M.N. SWAMY, B.Com, B.L., G.A.S.S. JYOTHI, Advocates, #8-24-6, BF-1, KAKINADA - 4. Cell: 9866191397

వేలం ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో

E.P.No. 47/2023 in O.S.No. 9/2022

Between:

Kanda Venkataramana ...DHR

and

Uppala Anasuya and Others ...JDRs

పై నెంబరు గల కేసులో JDrs నుండి డిక్రీహోల్డర్‌కి రావలసిన బాకీ నిమిత్తం JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది. 04-09-2025వ తేదీన ఉదయం గం. 10-30 నిం.లకు వేలం వేయబడును. సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఎవరైనా పాడదలచిన వారు ది. 04-09-2025వ తేదీన ఉదయం 10-30 నిం.లకు పై కోర్టువారి ఎదుట హాజరు కావలెను.

SCHEDULE: East Godavari District Presently Kakinada District, Samalkot Sub-Registry, Pithapuram Mandal, Virawada Grama Panchayathi, Virawada Village, in Survey No.273, converted as vacant site after demolished the Madras Terraced, tiled and RCC Roofed buildings bearing D.Nos.9-24, 9-26, 9-27, 9-28, 9-29, 9-30, 9-35A, 9-36, 9-36C situated on Northeast side an extent of 133.385 sq.yards or 111.52 meters in four items (as specified in item no.1 to 4) of vacant site within the following boundaries:

Item No.1: 48.4 sq.yards of vacant site within the following measurement and boundaries: East: 23 feet 3 inches vacant site in 2nd item. South: 18 feet 11 inches property of Uppala Venkataramana and Uppala Sivakumar. West: 22 feet 9 inches property of Uppala Venkataramana and Uppala Sivakumar. North: 18 feet 11 inches vacant site and house of Vutukuri Buchiraju.

Item No.2: 72.56 sq.yards of vacant site within the following measurement and boundaries: East: 25 feet 9 inches item No.3 some extent and house of Kommireddy Sathibabu. South: 26 feet 3 inches property of Uppala Venkataramana and Uppala sivakumar some extent and property of gopu suryaprasad some extent. West: 24 feet 3 inches Item No.1 some extent and house of Vutukuri Buchiraju some extent. North: 26 feet 03 inches vacant site of Vutukuri Buchiraju some extent and item no.3 some extent.

Item No.3: 1.375 sq.yards of vacant site within the following measurement and boundaries: East: 1 feet 6 inches Item No.4 lane. south: 8 feet 3 inches 2nd item site. West: 1 feet 6 inches vacant site of Vutukuri Buchiraju. North: 8 feet 3 inches house of Ramireddy Rambabu.

Item No.4: 11.05 sq.yards of site consists of lane within the following measurement and boundaries: East: 4 feet 10 inches road. South: 25 feet 9 inches house of Kommireddy Sathibabu. West: 4 feet 0 inches sites in item no.2 and 3 above. North: 23 feet 0 inches house of Ramireddy Rambabu.

The vacant site within the above boundaries in item no.1 to 4 in total extent of 133.385 sq.yards with all easement rights.

Item No.5: East Godavari District, Samalkot Sub-Registry, Pithapuram mandal, Virawada Grama Panchayathi, Virawada village, in survey no.273, converted as vacant site after demolished the madras terraced, tiled, and RCC Roofed buildings bearing Door.Nos.9-24, 9-26, 9-27, 9-28, 9-29, 9-30, 9-35A, 9-36, 9-36C situated in centre of the total site with an extent of 180.18 sq.yards or 150.64 sq.meters in two items (as specified in item no.5A and 5B) of vacant site within the following boundaries:

Item 5A: 15.48 Sq. yards of vacant site within the following measurements and boundaries: East: 22 feet 9 inches remaining property of Uppala Venkataramana and Uppala Sivakumar. South: 6 feet 1 inches item no.5B. West: 22 feet 9 inches property of Adapa Rajesh and Adapa Sathiraju. North: 6 feet 1 inches house of Vutukuri Buchiraju.

Item 5B: 164.70 Sq.yards of vacant site within the following measurements and boundaries: East: 49 feet 3 inches property of Uppala Sivakumar some extent property of Gopu Suryavara Prasad some extent. South: 32 feet 3 inches main road. West: 46 feet 0 inches property of Adapa Rajesh and Adapa Sathiraju. North: 30 feet 0 inches item no.5A some extent and property of Uppala Venkataramana and uppala Sivakumar.

The vacant site an extent of 180.18 sq.yards as shown in item no.5A and 5B with all easementary rights. total extent of items 1 to 5A and 5B = 133.385 + 180.18 = 313.565 sq.yards. Value of the property Rs.30,00,000/-.

Note: in the above schedule items 1 to 5A and 5B property there in the 1/2 share belongs to deceased Uppala Venkata Ramana which is in the hands of 1 to 4 Judgment Debtors and joint with brother of Deceased Uppala Sivakumar.

పై హద్దుల మధ్యగల ఆస్తిని తనఖాకు లోబడి యున్నపారు షరతులు ప్రకారం వేలం వేయబడును.

Value of the property:

DHr Value : Rs. 30,00,000/-

Amina Value : Rs. 20,00,000/-

MVC Value : Rs. 4,70,348/-

పిఠాపురం, ది.22-08-2025 — పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్, డో.నెం. 4-2-133, మదివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149